క్లుప్తంగా

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు



గాంధారి: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని ముధెల్లి, హేమ్లా నాయక్ తండాలో లబ్ధిదారులకు మొదటి విడత కింద ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున 30 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధాబాలరామ్ నాయక్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, మాజీ జడ్పీటీసీ తానాజీరావు తదితరులు పాల్గొన్నారు.

కుంటుపడ్డ పారిశుధ్య పనులు



పెద్దకొడప్‌గల్: రిజర్వేషన్ సరిగా పాటించని కారణంగా కాటేపల్లి తండాకు ఎన్నికలు నిర్వహించలేదు. పంచాయతీ పాలకవర్గం లేకపోవడంతో పారిశుధ్య పనులు పర్యవేక్షించేవారు కరువయ్యారు. విద్యుత్ దీపాలు వెలగకపోవడం, డ్రైనేజీల్లో చెత్తా పేరుకుపోయి పోయినా పట్టించుకునే వారు లేరు.

22వ రోజుకు చేరిన నిరసన దీక్షలు



భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే విషవాయువు నివారణ కోసం కాచాపూర్ గ్రామస్తులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. ఆందోళన చేస్తున్నా ఇటు ప్రభుత్వం అటు యాజమాన్యం స్పందించక పోవడం శోచనీయం అన్నారు.

పొడి చెత్త సేకరణపై అవగాహన



ఎల్లారెడ్డి: పొడి చెత్త సేకరణపై మెప్మా సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మంగళవారం అవగాహన కల్పించారు. మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమంలో ప్లాస్టిక్, గాజు తదితర వాటికి సంబంధించిన వాటిని చెత్త నుంచి వేరే చేయాలని సూచించారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



కామారెడ్డి టౌన్: పట్టణంలోని 13వ వార్డు టేక్రియాల్‌లో కాంగ్రెస్ పార్టీ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజేష్,అధ్యక్షుడిగా దూలం నారాయణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అన్నపల్లి బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుంకరి రాజమణి, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి స్వామి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎస్‌కే మునీర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, సిరాజుద్దీన్, రవి పాటిల్, బొట్టు శ్రీనివాస్, ఆంజనేయులు, మనోహర్, ఎడ్ల రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్/ఎల్లారెడ్డిరూరల్ /బాన్సువాడ రూరల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంగ్లిషు మీడియం నందు ఇంటర్ మొదటి ఏడాది ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సదాశివనగర్, ఎల్లారెడ్డి, బాన్సువాడ కొత్తాబాది మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్ భానుమతి, సాయిబాబా, ఫకీరయ్య మంగళవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 40 చొప్పున సీట్లు భర్తీ చేయనున్నట్లు వారు వెల్లడించారు.

ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు



పెద్దకొడప్‌గల్‌లో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



ఎల్లారెడ్డి: క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



నస్రుల్లాబాద్‌లో..



తాడ్వాయిలో వాలీబాల్ జట్టును అభినందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: సీఎం కప్ క్రీడా పోటీలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పోటీలను ప్రారంభించి గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేశారు. పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో రాణి, ఎస్సై కోనారెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో విజయం సాధించిన వారికి బుధవారం బహుమతులు అందజేస్తామన్నారు. ఎల్లారెడ్డి మండలంలో గెలుపొందిన జట్లకు ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ ఊషాగౌడ్, ఎంపీడీవో నారాయణ బహుమతులను ప్రదానం చేశారు. తాడ్వాయిలో నిర్వహించిన పోటీల్లో తాడ్వాయి జట్టు మొదటి స్థానం, ఎర్రాపహాడ్ జట్టు రెండవ స్థానంలో నిలిచింది. గెలుపొందిన జట్టును వైస్ ఎంపీపీ నర్సిములు, ఎంపీడీవో రాజీవీర్, పీడీ హీరాలాల్ ,పీఈటీ బాలయ్య, స్వామి అభినందించారు. లింగంపేట మండలంలో ఖోఖో పోటీల్లో రాంపూర్ విన్నర్‌గా నిలిచినట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. మొదటి బహుమతి రాంపూర్ జట్టుకు, ద్వితీయ బహుమతి సజ్జన్‌పల్లి జట్టు దక్కించుకున్నాయి రాజంపేట వాలీబాల్ పోటీల్లో అన్నారం, కొండాపూర్ జట్లు తలపడినట్లు ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. దోమకొండ మండలంలో కబడ్డీ పురుషుల విభాగంలో దోమకొండ ప్రథమ బహుమతి, సంఘమేశ్వర్ రెండవ బహుమతి సాధించినట్లు పీడీ నర్సింహారెడ్డి తెలిపారు. మహిళల విభాగంలో దోమకొండ, అంబారిపేట ప్రథమ, ద్వితీయ బహుమతి, వాలీబాల్ పురుషుల విభాగంలో లింగుపల్లి, దోమకొండ ప్రథమ, ద్వితీయ బహుమతి, మహిళల విభాగంలో దోమకొండ, అంచనూరు ప్రథమ, ద్వితీయ బహుమతి, ఫుట్‌బాల్ పురుషుల విభాగంలో దోమకొండ విన్నర్‌గా, ఖోఖోలో అంచనూరు విన్నర్‌గా నిలిచారు. విజేతలకు బుధవారం బహుమతులు అందజేస్తామని పీడీ నర్సింహారెడ్డి తెలిపారు. కామారెడ్డి మండలం గర్గుల్‌లో నిర్వహించిన ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో కామారెడ్డి అర్బన్, చిన్నమల్లారెడ్డి టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచింది. వాలీబాల్‌లో కామారెడ్డి అర్బన్, శాబ్దిపూర్ తండా మొదటి, ద్వితీయ బహుమతులు సాధించినట్లు ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో మలహరి, పీఈటీలు మధుసూధన్‌రెడ్డి, స్వామిగౌడ్, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, సంజీవులు పేర్కొన్నారు. నస్రుల్లాబాద్‌లో వంద మీటర్ల పరుగు పందెంలో నాచుపల్లికి చెందిన అరవింద్ షార్ట్ ఫుట్, లాంగ్ జంప్‌లో రాములగుట్టకు చెందిన శంకర్ గెలుపొందారని ఎంపీడీవో సుబ్రమణ్యం తెలిపారు. నిజాంసాగర్‌లో నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. 400 మీటర్ల పరుగు పందెంలో నర్వ గ్రామానికి చెందిన పెంటబోయిన మోహన్‌కు ప్రథమ బహుమతి, శ్యామ్‌కు ద్వితీయ బహుమతి సాధించారు. వంద మీటర్ల పరుగు పందెంలో మోహన్ రుద్రశేఖర్ ప్రతిభ కనబరచారు.



లింగంపేటలో..



గుర్గుల్‌లో..



రాజంపేట మండలలో..



దోమకొండలో..

అర్హులైన కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

ఎల్లారెడ్డిరూరల్: రాష్ట్రంలో 50 ఏళ్లు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం పోరాటం చేసేందుకు కార్మికులు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం నాయకులు లక్ష్మణ్, శ్యాం, సాయిబాబా, బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక మహాజన సభకు తరలిరండి

పెద్దకొడప్‌గల్: జనగామలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహాజన సభకు కార్మికులు తరలిరావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలయ్య కోరారు. మండలంలోని బేగంపూర్ చౌరస్తాలో మంగళవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు గౌర్రె రాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 14 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని ఐలయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్, కార్యదర్శి కుమార స్వామి, తటికొండ మధు, రాష్ట్ర ప్రాచార కార్యదర్శి వేములకొండ సంపత్,మండల అధ్యక్షుడు గోర్రె రాములు, మండల ఉపాధ్యక్షులు పోచ్చయ్య,కృష్ణ మూర్తి, జిల్లా ప్రాచార కార్యదర్శి విఠల్,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న భవన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలయ్య

5,205 మందికి కంటి పరీక్షలు

కామారెడ్డి టౌన్: జిల్లాలో మంగళవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల్లో 5,205 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. అవసరమైన 345 మందికి కంటి అద్దాలను అందజేశారు. దీంతో జిల్లాలో ఇప్పటి వరకు 4,13,609 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. 60,936 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.

కంటి పరీక్షలు తప్పనిసరి

నిజాంసాగర్: కంటి సమస్యతో బాధపడుతున్న వారందరూ కంటి వెలుగు కేంద్రానికి వచ్చి తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ పట్లోళ్ల జ్యోతిదుర్గారెడ్డి అన్నా రు. మంగళవారం మండలంలోని గోర్గల్ గ్రా మంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంబవ్వ, ఉప సర్పంచ్ రామాగౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి

సంక్షిప్తం

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

సదాశివనగర్: బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని ఉత్తునూర్‌కు చెందిన బీజేపీ నాయకుడు మోతె రాజు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ నాయక్, రాంచందర్ రావు, గుడ్ల శ్రీకాంత్ రావు, రాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ర్యాలీ

నాగిరెడ్డిపేట: జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేటలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ సృజన్ కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు విజయవంతం చేయాలి

దోమకొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న జరుగనున్న పారిశుధ్య కార్యక్రమాలను పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షించి విజయవంతం చేయాలని ఎంపీడీవో చిన్నారెడ్డి కోరారు. మంగళవారం ఆయన పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్లు, మురికి కాలువలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, మంచినీటి ట్యాంకుల శుభ్రం, ఉపాధి కూలీల సంఖ్య పెంచడం తదితర విషయాలపై వివరించారు. సమావేశంలో ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీవో రజని, పంచాయితీ కార్యదర్శులు సౌజన్య, రమేష్, రాహుల్‌గౌడ్, అంజయ్య, అంజిబాబు పాల్గొన్నారు.

సమావేశానికి తరలిరావాలి

కామారెడ్డి అర్బన్: హైదరాబాద్‌లో 28న నిర్వహించనున్న చాకలి ఎస్సీ సాధన సమితి 6వ వార్షికోత్సవ మహాసభకు తరలిరావాలని యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవరి నందు ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు వజ్జపల్లికి ఎమ్మెల్యే రాక

సదాశివనగర్: మండలంలోని వజ్జపల్లి గ్రామానికి బుధవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ రానున్నట్లు సర్పంచ్ ఎర్రం నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

ఆధ్యాత్మికం

కాలభైరవుడికి అలంకరణ



రామారెడ్డి: ఇసన్నపల్లి కాలభైరవ స్వామి విగ్రహానికి మంగళవారం 108 రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు, నాగిరెడ్డిపేట జెడ్పీటీసీ మనోహర్‌రావు, అర్చకులు రాచర్ల శ్రీనివాసశర్మ, వంశీశర్మ, జూనియర్ అసిస్టే ట్ సురేందర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి పల్లకీ సేవ

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని దేవీ విహార్ శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం విశ్వహిందు పరిషత్, బజరంగ్‌దళ్, మాతృశక్తి దుర్గావాహిని సభ్యులు హన్‌మాన్ చాలీసా పారాయణం, పల్లకి సేవ నిర్వహించినట్లు ఆలయ కమిటీ ప్రతినిధి కేజే మాణిక్‌రావు అన్నారు. సిరిసిల్ల రోడ్డులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. పది రోజుల వరకు ఆలయంలో గదులు బుకింగ్ అయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ అన్నారు. భక్తులు స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు గణపతి హోమం

భిక్కనూరు: మండల కేంద్రమైన భిక్కనూరు శ్రీసిద్ధ రామేశ్వరాలయంలో బుధవారం గణపతి హోమం, మృత్యుంజయ హోమం, సఖ్యత హోమం, సంజీవని హోమం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్ తెలిపారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



దోంగ్లీలో మాట్లాడుతున్న ప్రోగ్రాం అధికారి రాధిక

మద్నూర్: మహిళల ఆరోగ్యంపై డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆరోగ్య మహిళ ప్రోగ్రాం ఆఫీసర్ రాధిక సూచించారు. డోంగ్లీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళ క్యాంప్‌ను ఆమె పరిశీలించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు రీతుపటేల్, స్టాఫ్‌నర్స్ మంజుల, సూపర్ వైజర్ లక్ష్మీ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



దేమికలాన్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి



మోతెలో..

తాడ్వాయి: మండలంలోని దేమికలాన్ గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కాటిపల్లి రాజశేఖర్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోరాజు, మార్కెట్‌కమిటి చైర్మన్ సాయిరెడ్డి, ఎంపిటీసీ నర్సవ్వ, ఉపాధ్యాక్షుడు రవిందర్‌రెడ్డి, డైరెక్టర్‌లు నర్సారెడ్డి,సంజీవరెడ్డి, రైతు కమిటి అధ్యక్షుడు గంగారెడ్డి, సతీష్, ఏఈవో దేవేంద్ర, కార్యదర్శి భూపతి పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని మోతె, ఎల్లారం గ్రామాల్లో చైర్మన్ సుప్పాల రమేశ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి, ఎంపీటీసీ సిద్దిరాములు, ఈసీవో మహిపాల్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్, సురెందర్, బాగయ్య, సంగమేశ్వర్, నారాయణ, గోపాల్‌రావు, భూపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, శంకర్ రావు పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నిట్టు లింగారావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు కుంటి అంజనేయులు, బల్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: దాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యే వరకు రైతులు సహకరించాలని ఏఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఈవో కడెం భైరయ్య తదితరులు పాల్గొన్నారు.



అడ్లూర్‌ఎల్లారెడ్డిలో..



టేక్రియాల్‌లో..

వేతనాలు పెంచే వరకు సమ్మె కొనసాగింపు



లింగంపేటలో వీవోఏలకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాలు

లింగంపేట: డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వివోఏలు పేర్కొన్నారు. మంగళవారం లింగంపేటలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వీవోఏలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాయవ్వ, సంగయ్య,శాంత. పద్మ, సుప్రిత, భారతి, పుష్ప, అనిత, లక్ష్మి, స్వప్న, బుచ్చమ్మ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన వీవోఏలు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలపై స్పందించక పోవడం దారుణం అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం నాయకులు ఈశ్వర్, షఫియోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో సమ్మె చేస్తున్న వీవోఏలు

విద్యుత్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం

నస్రుల్లాబాద్(బీర్కూర్): విద్యుత్ సిబ్బంది పనితీరు సరిగా లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీర్కూర్‌లో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. దామరంచ లైన్‌మెన్ విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, అదేవిధంగా పలుచోట్ల విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మూడు నెలల కిందట చేసిన తీర్మానాలు కూడా అధికారులు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు, అధికారులు

కబ్జాకు పాల్పడితే చర్యలు



నిజాంసాగర్: మండలంలోని హసన్‌పల్లి సర్వే నంబర్ 70 /5లో ఉన్న 7.50 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నారాయణ హెచ్చరించారు. ఈమేరకు ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది మంగళవారం అక్కడ బోర్డు ఏర్పాటు చేశారు.

కుమార్తె పుట్టిన రోజున రక్తదానం



సాక్షి, కామారెడ్డి: కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు రక్తదానం చేయడమే కాకుండా వేడుకకు హాజరైన వారికి మొక్కలను అందించారు. కామారెడ్డికి చెందిన ఉపాధ్యాయ దంపతులు సృజన్, వెన్నెల కుమార్తె సృవిధ మొదటి పుట్టినరోజు వేడుకలు మంగళవారం నిర్వహించారు.

గ్రంథాలయానికి వితరణ

రాజంపేట: మండలంలోని కొండాపూర్ గ్రంథాలయానికి మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ పుస్తకాలను అందజేశారు. పాఠకుల సౌకర్యార్థం చిట్టూరి పోశాద్రి తాగునీటి వసతిని కల్పించారు.



పుస్తకాలను అందజేస్తున్న పున్న రాజేశ్వర్